ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
అనంతపురం
జిల్లా వార్తలు
మంగళవారం 20 ఫిబ్రవరి 2024



ఎస్పీ కార్యాలయం ముందు నిరసన చేపడుతున్న జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు



డీపీఓ వద్ద వామపక్ష నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

అట్టుడికిన అనంత

శ్రీకృష్ణపై దాడి అమానవీయం.. దుర్మార్గం

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌కు జన సంఘీభావం

ఖండించిన విపక్షాలు, ప్రజా, విద్యార్థి సంఘాలు

జిల్లా వ్యాప్తంగా వెల్లువెత్తిన ఆందోళనలు

ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి అమానవీయమని, దుర్మార్గమని అన్ని వర్గాల ప్రజలు ఖండించారు. దాడి చేసినవారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు, విపక్షాలు, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు ఆందోళనలు నిర్వహించారు. అనంతపురం నగరం నిరసనలతో హోరెత్తింది. జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఏపీయూడబ్ల్యూజే, సీపీఐ, టీడీపీ, జనసేన ఆందోళనలు నిర్వహించాయి. సౌమ్యుడైన ఫొటో జర్నలిస్టుపై దాడి చేయడంతోపాటు సోషల్ మీడియా వేదికపై అసత్య ప్రచారాలు చేయడం అత్యంత దుర్మార్గమని విపక్షాలు ఎండగట్టాయి. వైసీపీ నాయకులు చేసిన తప్పును దిద్దుకుని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని పలువురు డిమాండ్ చేశారు.

రాప్తాడు ఎమ్మెల్యే బాధ్యత వహించాలి: సీపీఐ

అనంతపురం విద్య, ఫిబ్రవరి 19: సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణ, ఇతర పాత్రికేయులపై దాడిన చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఇతర నాయకులు డిమాండ్ చేశారు. ఈ దాడికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వైసీపీ అల్లరి మూకల దాడిని ఖండిస్తూ సీపీఐ నాయకులు సోమవారం అంబేడ్కర్ విగ్రహం నుంచి ఎస్పీ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. దాడి చేసిన వారిని శిక్షించాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని నినాదాలు చేశారు. విలేకరులపై దాడులు ప్రజాస్వామ్యంపై దాడులు అని జాఫర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీవీ 5 రిపోర్టర్ అనిల్‌పై దాడి చేశారని, ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణను జీపులో ఎక్కించుకున్న సీఐని అడ్డగించి, జీపుపై వైసీపీ మూకలు మట్టిగడ్డలు విసిరాయని అన్నారు. వైసీపీ గూండాల నిరంకుశ చర్యలను రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు, మేధావులు ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, దుండగులను అరెస్టు చేసేలా పోలీసు శాఖకు ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్పీ అన్బురాజన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, మల్లికార్జున, ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి రాజారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కేశవరెడ్డి, శ్రీరాములు, రామకృష్ణ, రాజేష్‌గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి, నాయకులు మల్లికార్జున, అల్లిపీరా, కృష్ణుడు, జయలక్ష్మి, వరలక్ష్మి, మున్నా, నాగప్ప శ్రీనివాసులు, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

శ్రీకృష్ణను చంపాలని చూశారు

ఆగ్రహం వ్యక్తం చేసిన జర్నలిస్టు సంఘాలు

డీపీఓ వద్ద బైఠాయింపు.. ఎస్పీకి వినతి పత్రం

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 19: సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణను వైసీపీ మూకలు చంపేందుకే ప్రయత్నించాయని జర్నలిస్టుల సంఘాల నేతలు మండిపడ్డారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టు, ఫొటోగ్రాఫర్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ల ఆధ్వర్యంలో సోమవారం ఎస్పీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. శ్రీకృష్ణపై మారణాయుధాలతో దాడి చేసి, చంపేందుకు ప్రయత్నించారని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు షఫీవుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. పక్కనున్న మరో ఇద్దరిపైనా దాడికి తెగబడ్డారని అన్నారు. రక్తమోడుతున్న శ్రీకృష్ణను పోలీసులు ఆస్పత్రికి పంపించకుండా రాప్తాడు పోలీస్ స్టేషన్‌లో గంట సేపు కూర్చోబెట్టడం దారుణమని అన్నారు. బందోబస్తుకు వచ్చిన పోలీసులు అక్కడే ఉన్నా, దాడిని అడ్డుకోకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో ఉరవకొండలో ముఖ్యమంత్రి సభ కవరేజీకి వెళ్లిన ఈనాడు ఫొటోగ్రాఫర్ సంపత్, మరికొందరు రిపోర్టర్లపై దాడి జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీల నాయకుల అనుయాయులు రిపోర్టర్లపై చేస్తున్న దాడులను సీరియస్‌గా పరిగణించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేశారు. నిరసనలో ఐజేయూ సభ్యుడు ప్రభాకర్ నాయుడు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రసూల్, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేనియల్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ అయూబ్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జగదీష్, యోగానంద, జాప్ నాయకులు అనిల్‌కుమార్, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు, సీనియర్ జర్నలిస్టు తలారీ రామాంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు చౌడప్ప, చలపతి, పట్టుపోగుల రామాంజనేయులు, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్‌చార్జి రామకృష్ణ, ఏసీఎం నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీకృష్ణను పరామర్శిస్తున్న నాయకులు

అరెస్టు చేయాలి

- ఐక్య విద్యార్థి సంఘాలు

అనంతపురం విద్య: సిద్ధంలో పాత్రికేయులపై దాడి చేసిన వైసీపీ గూండాలను వెంటనే అరెస్టు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుత్తా ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కుళ్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణ, టీవీ 5 రిపోర్టర్ అనిల్‌పై అత్యంత పాశవికంగా దాడులు చేయడం దారుణమని అన్నారు. అక్షరంపై దాడి చేస్తే.. అంధకారమేనని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ హాజరైన సభలోనే ఇలా జరిగిందని, ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే రాజకీయ పార్టీలు, నాయకులు, మీడియా ప్రతినిధులపై దాడి చేసి గొంతు నొక్కడం దుర్మార్గమని అన్నారు. పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్బీ జిల్లా ప్రధానకార్యదర్శి పృథ్వి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేష్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు నరేష్‌కుమార్, మనోజ్ కుమార్, శివ, రవి, వంశీ, మంజునాథ్, ఉమామహేష్, రారాజు, విశ్వనాథ్, ప్రసన్న, పవన్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి పవన్, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, బీమేష్, సోము, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ రెక్కలు విరగ్గొడతాం: టీసీ వరుణ్

అనంతపురం ప్రెస్‌క్లబ్: సీఎం జగన్‌రెడ్డి ఫ్యాన్ రెక్కలు త్వరలోనే విరగ్గొడతామని జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ హెచ్చరించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. సిద్ధం సభలో ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి ఓ పనికిమాలిన చర్య అని అన్నారు. చేతగాని వైసీపీ దద్దమ్మలు ఒక వ్యక్తిని విచక్షణారహితంగా కొట్టారని అన్నారు. సభలో సీఎం జగన్‌రెడ్డి చొక్కా మడతపెట్టి మీడియాపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని, అందుకే వైసీపీ అల్లరి మూకలు, రౌడీలు రెచ్చిపోయి శ్రీకృష్ణపై దాడికి పాల్పడ్డాయని ఆరోపించారు. పోలీసులు వెంటనే స్పందించి, దాడికి పాల్పడ్డవారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోలీసులపై ఉన్న నమ్మకం పోయే ప్రమాదం ఉందని అన్నారు. శ్రీకృష్ణకు, వారి కుటుంబ సభ్యులకు జనసేన అండగా ఉంటుందని అన్నారు. సమావేశంలో నగర అధ్యక్షుడు పొదిలి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సిగ్గుండాలి



'రాప్తాడు సిద్ధం సభలో ఆడవాళ్ల మెడలో గొలుసు లాక్కుంటుంటే.. వైసీపీ కార్యకర్తలు చూసి దేహశుద్ధి చేశారు. తప్పయిందంటే వదిలిపెట్టారు..' అని ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు ఇది. ఈ పోస్టు చేసిన వ్యక్తి బండి రవి..! శ్రీకృష్ణపై కట్టెతో దాడి చేసిన మందలో ఇతనొకడు.

ఇదీ.. బండి రవి చరిత్ర

కనగానపల్లి మండలం కోనాపురం గ్రామానికి చెందిన ఇతడు చేనేత కార్మికుడినని నకిలీ సర్టిఫికెట్ పొంది నెల నెలా పింఛన్ తీసుకుంటున్నాడు. పెనుకొండలో ఓ మహిళా కానిస్టేబుల్ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో అప్పట్లో పోలీసులు దేహశుద్ధి చేశారు. కేసు కూడా నమోదు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక.. రాప్తాడు ఎమ్మెల్యే పంచన చేరాడు. గ్రామంలో రజకుల దోబీఘాట్ కోసం ఏర్పాటు చేసిన బోరు బావి నీటిని దౌర్జన్యంగా తన పొలానికి వాడుకుంటున్నాడు. దీనిపై పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఎంపీటీసీ ఎన్నికల సమయంలో మద్యం సేవించి, పోలింగ్ బూత్‌లోకి వెళ్లి టీడీపీ ఏజెంట్లతో గొడవపడ్డాడు. ఓటర్లను భయపెట్టి, పక్కనే ఉండి వైసీపీకి బలవంతంగా ఓట్లు వేయించాడు. 2023 మే నెలలో ఉపాధి హామీ బిల్లుల విషయంలో కోనాపురం వైసీపీ నాయకులు ఎంపీడీఓ కార్యాలయం వద్ద చెప్పులతో కొట్టుకున్నారు. ఇక్కడ తన్నులు తిన్నాడు. తన దురలవాట్లను ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌కు ఆపాదిస్తూ ఓ ఫేక్ పోస్టును సోషల్ మీడియాలో పెట్టాడు. దొంగే.. దొంగ.. దొంగ.. అని అరిచినట్లు..!

ఈయనే కాదు.. దాడికి పాల్పడ్డవారిలో పలువురు ఘనమైన నేర చరిత్ర ఉన్నవారే..! రేషన్ బియ్యం దొంగలు. కర్ణాటక మద్యాన్ని దొంగచాటుగా తెచ్చి అమ్ముకునేవారు..! ఇలా..! ఈ సమాచారాన్ని జనమే ఆంధ్రజ్యోతికి చేరవేస్తున్నారు. నిఖార్సయిన ఫొటో జర్నలిస్టుకు బాసటగా నిలబడుతున్నారు.


మరిన్ని వివరాలు 7లో..

టీమ్‌గా ఎన్నికల ఏర్పాట్లు చేయండి


● అధికారులకు కలెక్టరు గౌతమి ఆదేశం

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 19: అధికారులంతా ఒక బృందంగా ఏర్పడి ఎన్నికల ఏర్పాట్లు నిబంధనల మేరకు పూర్తి చేయాలని కలెక్టరు గౌతమి ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఎన్నికల నోడల్ ఆఫీసర్లు, ఈఆర్‌ఓలతో సోమవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ విషయంలో సమయం చాలా ముఖ్యమన్నారు. ఎపుడు నోటిఫికేషన్ వచ్చినా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండా లన్నారు. ఎక్కడ ఎలాంటి లోపాలు ఉన్న వెంటనే సరి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను ఎప్పటికపుడు తమకు పంపించాలన్నారు. పోలింగ్ కేంద్రాలను వందశాతం తనిఖీచేసి నిబంధనల మేరకు వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 1500 ఓటర్లు దాటిన చోట అదనపు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వివిధ కారణాలతో పెండింగ్‌లోఉన్న ఫారం6, 7, 8లను మంగళవారం సాయంత్రంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. రాజకీయనాయకులతో సమావేశాలు ఏర్పాటుచేసి వారు ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి వద్దకే బ్యాలెట్‌కు సంబంధించి 80ఏళ్ల పైబడిన ఓటర్లు, దివ్యాంగుల వివరాలు పక్కాగా సేకరించి వారికి ఓటువిధానంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వైఖేల్‌నిదియా, నగరపాలక కమిషనర్ మేఘస్వరూప్, డీఆర్‌ఓ రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పీ విజయభాస్కరరెడ్డి, ఆర్డీఓలు డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర కమిటీకి జిల్లా వాసులు



సూర్యుడు



చంద్రశేఖర్

అనంతపురం విద్య, ఫిబ్రవరి 19: ఎస్టీయూ రాష్ట్ర కమిటీకి ఇద్దరు జిల్లావాసులను ఎంపిక చేశారు. ఆ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా జిల్లా వాసి సూర్యుడును, రాష్ట్ర కార్యదర్శిగా చంద్రశేఖర్‌ను నియమించారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఎస్టీయూ 77వ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వాసులకు రాష్ట్రకమిటీలో చోటు కల్పించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, కోశాధికారి ప్రసాద్ సోమవారం పేర్కొన్నారు.

రేపట్నుంచి కళాశాలలకు ఇంటర్ హాల్ టిక్కెట్లు

అనంతపురం విద్య: ఇంటర్ విద్యార్థుల హాల్ టిక్కెట్లు బుధవారం నుంచి కళాశాలల్లో అందుబాటులో ఉంటాయని ఆర్ఐఓ సురేష్‌బాబు సోమవారం ఆంధ్రజ్యోతికి తెలిపారు. ప్రిన్సిపాళ్ల లాగిన్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంటాయని, విద్యార్థులు ప్రిన్సిపాళ్లను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు హాల్‌టికెట్లు 21 నుంచి కాలేజీల్లో, 25వ తేదీ నుంచి పబ్లిక్ డొమైన్ నుంచి పొందవచ్చునని తెలిపారు.

పరిశ్రమలకు ప్రోత్సాహమేదీ?

పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి చూపింది. గత రెండేళ్లకుపైగా పరిశ్రమలు స్థాపించిన పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ పథకం ద్వారా ట్రాన్స్‌పోర్టు వాహనాలు కొనుగోలు చేసిన లబ్ధిదారులకు అందించాల్సిన సబ్సిడీ డబ్బుల విడుదలను నిలిపివేసింది. జిల్లాలో 531 యూనిట్లకు సంబంధించిన రూ.48.63 కోట్ల సబ్సిడీ మొత్తం పెండింగ్‌లో ఉండిపోయింది. ఈ పరిస్థితుల్లో కొత్తగా పరిశ్రమలు, ట్రాన్స్‌పోర్టు యూనిట్ల కోసం దరఖాస్తు చేసేందుకు ఔత్సాహికులు జంకుతున్నారు. లబ్ధిదారులకు సబ్సిడీ డబ్బులు ఎప్పుడు ఇస్తారో పరిశ్రమల శాఖ అధికారులకే తెలియని దుస్థితి.

- అనంతపురం అర్బన్



పరిశ్రమల శాఖ జిల్లా కార్యాలయం

జిల్లాలో పారిశ్రామిక వేత్తలకు మొండిచేయి..!

- రెండేళ్లకుపైగా సబ్సిడీ డబ్బులు నిలిపివేసిన ప్రభుత్వం
- 531 యూనిట్లకు రూ.48.63 కోట్ల సబ్సిడీ పెండింగ్
- ఈ ఏడాది ఆలస్యంగా ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ
- మంజూరుపై దృష్టి సారించని వైనం
- ఎన్నికల కోడ్ అమలైతే అంతే సంగతులు



2 ఏళ్లకు పైగా ఇదే పరిస్థితి

2021 సెప్టెంబరు నెల నుంచి గత ఏడాది మంజూరైన పరిశ్రమలు, పలు రకాల వాహనాలకు ఇవ్వాల్సిన సబ్సిడీ డబ్బులను ప్రభుత్వం ఆపేసింది. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలయ్యే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ, జగనన్న బడుగు వికాసం పథకాలకు సంబంధించి సేవా రంగం, ఉత్పత్తి రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసిన పారిశ్రామిక వేత్తలతోపాటు పలు రకాల వాహనాలు కొనుగోలు చేసిన లబ్ధిదారులకు సబ్సిడీ డబ్బులు చెల్లించకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమకు సబ్సిడీ సొమ్ము ఇప్పట్లో ఇస్తారా..? ఇవ్వారా అంటూ బాధిత వర్గాలు నిట్టూరుస్తున్నారు.

పరిశ్రమలు స్థాపించాలంటే జంకు

ప్రభుత్వ వైఖరితో పరిశ్రమలు స్థాపించాలంటేనే ఔత్సాహిక యువత జంకుతున్నారు. ఇదివరకు పరిశ్రమలు ఏర్పాటు చేసిన, ట్రాన్స్‌పోర్టు వాహ నాలు కొనుగోలు చేసిన వారికి చెల్లించాల్సిన సబ్సిడీ డబ్బులు నిలిపేయడం అన్యాయం. 2023-2027 పారిశ్రామిక పెట్టుబడి పాలసీని ఆలస్యంగా అమలు చేయడంతో కొత్తగా పరిశ్రమల కోసం దరఖాస్తు చేసుకునే వారికి, ట్రాన్స్‌పోర్టు వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సారి ఆలస్యంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు. ఇప్పటి దాకా ఏ ఒక్క యూనిట్‌ను మంజూరు చేయకపోవడం అన్యాయం.



- నాగేంద్రకుమార్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఈ సారి ఆలస్యంగా ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ

రాష్ట్ర ప్రభుత్వం 2023- 2027 పారిశ్రామిక పెట్టుబడి పాలసీని ఆలస్యంగా అమలు చేసింది. 2023 ఏప్రిల్ నుంచి కొత్త పాలసీని అమలు చేయాల్సి ఉంది. అయితే సబ్సిడీని ఖరారు చేసిన తర్వాత గైడ్‌లైన్స్, జీవోలను విడుదల చేయడంలో జాప్యం చేసింది. దీంతో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు ఔత్సాహిక పారిశ్రామికులకు అవకాశం లేకుండా పోయింది. ఎట్టకేలకు ఈఏడాది జనవరి మొదటి వారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఇప్పటి దాకా 40 మంది పలు రకాల పరిశ్రమలు, ట్రాన్స్‌పోర్టు యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. అయితే అధికారులు దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేసే సదుపాయం ఇంకా ఇవ్వలేదు. ఈ సారి ఆలస్యంగా దరఖాస్తుల స్వీకరణ ఆరంభించడంతో దరఖాస్తుకు మరింత సమయం ఇచ్చే అవకాశం ఉన్నట్లు ఆ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే ఈ సారి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు యూనిట్ల మంజూరుకు బ్రేక్‌లు పడే అవకాశం ఉంది.

నిర్లక్ష్యం సరికాదు



ఔత్సాహిక పారిశ్రామికులపై ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం సరికాదు. రెండేళ్లకుపైగా సబ్సిడీ డబ్బులు విడుదల చేయకపోవడం దారుణం. అసలు సబ్సిడీ సొమ్ము ఎప్పటిలోగా జమ చేస్తారో తెలియక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే సబ్సిడీ డబ్బులు జమ చేయాలి.

- నాగమణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు

వైసీపీకి భవిష్యత్తు లేదు

మాజీ మంత్రులు కాలవ, పరిటాల సునీత



మీడియాతో మాట్లాడుతున్న కాలవ, పరిటాల సునీత

అనంతపురం ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): వైఎస్ జగన్ ఎన్ని వేషాలు వేసినా, ఎన్ని నాటకాలు ఆడినా వైసీపీకి భవిష్యత్తు లేదని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత, శింగనమల టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ బీసీ సెల్ నాయకులు గంజే నాగరాజుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫ్యాన్ రెక్కలతోపాటు జగన్ పెడరెక్కలను విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ రాష్ట్రం నుంచి జగన్‌రెడ్డి పారిపోయే సమయం ఆసన్నమైందని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తోపాటు నిజాలు చూపించే టీవీ చానళ్లపై దుమ్మెత్తిపోయడం తప్ప.. సిద్ధం సభలో జగన్ ప్రజలకు చేసిన కార్యక్రమాల గురించి చెప్పలేదని విమర్శించారు. చంద్రబాబు పేరు చెబితే జిల్లాలో కియ పరిశ్రమ గుర్తుకు వస్తుందని, జగన్ పేరు చెబితే జిల్లాలో ఆగిపోయిన సాగు నీటి ప్రాజెక్టులు గుర్తుకు వస్తాయని అన్నారు. సిగ్గు లేకుండా ఏం చెప్పుకోవడానికి సిద్ధం సభలు పెడుతున్నారని నిలదీశారు. జిల్లాలో కాలుపెట్టే అర్హత కూడా జగన్‌కు లేదని మండిపడ్డారు. కోట్లు ఖర్చు చేసి, కూలి జనాన్ని సభకు తరలించి, ప్రతిపక్షాలను తిట్టి, జర్నలిస్టులపై దాడులు చేయించేందుకు సిద్ధం సభ పెట్టావా అని మండిపడ్డారు. సిద్ధం సభకు జనాన్ని బెదిరించి, బలవంతంగా తీసుకువెళ్లారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మద్యం, బిర్యానీ ఆశ చూపి, అనేక మందిని తరలించారని అన్నారు. చంద్రబాబును తిట్టడం కోసమే సభను పెట్టినట్లుగా ఉందని మండిపడ్డారు. కొందరు ఎమ్మెల్యేలు నోటికి హద్దు లేకుండా మాట్లాడారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితోపాటు మిగతా ప్రజాప్రతినిధులు జగన్ భజన చేయడం తప్ప చేసిందేమీ లేదని అన్నారు. రాబోవు ఎన్నికల్లో వీరంతా గెలిచే పరిస్థితి లేదని అన్నారు. వైసీపీ అరాచక పాలనకు త్వరలోనే చరమగీతం పాడేందుకు అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధులై ఉన్నారని హెచ్చరించారు.

జడ్పీలో ఆధిపత్య పోరు

ఉద్యోగులకు తప్పని ఇబ్బందులు

సమస్యలు చవిచూసిన ఉద్యోగార్థులు

ఎట్టకేలకు 17 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు



నిరీక్షిస్తున్న ఉద్యోగార్థులు

అనంతపురం విద్య, ఫిబ్రవరి 19: జడ్పీలో పాలకవర్గం, ఉన్నతాధికారుల మధ్య ఆధిపత్య పోరుతో ఉన్న ఉద్యోగులకు, కొత్తగా ఉద్యోగాలు అందుకోబోయే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు సోమవారం జరిగిన సంఘటనే నిదర్శనం. కారుణ్య నియామకాల కింద 17మందికి సోమవారం నియామక ఉత్తర్వులు ఇవ్వాలని ఆర్డర్ కాపీలు సిద్ధం చేసుకున్నారు. నియామక ఉత్తర్వులు అందుకోడానికి వచ్చిన అభ్యర్థులు సైతం మధ్యాహ్నం నుంచి జడ్పీ పరిసరప్రాంతాల్లో వేచి చూస్తూ వచ్చారు. అందరికీ మధ్యాహ్నం సుమారు 3.30 గంటల తర్వాత కార్యాలయానికి కావాలని సమాచారం ఇచ్చారు. దీంతో ఉత్తర్వు కాపీలు అందుకోబోయే అభ్యర్థులు అప్పటికే వచ్చి వేచి చూస్తూ గడుపుతున్నారు. జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఇతర సిబ్బంది సైతం 5 గంటల తర్వాత వచ్చి వేచి చూస్తూ ఉన్నారు. అయితే ఎంత సేపటికీ జడ్పీ సీఈఓ నిదియా దేవి, డిప్యూటీ సీఈఓ లలిత జడ్పీ చైర్‌పర్సన్ చాంబర్ వద్దకు రాలేదు. 6.30 గంటలు దాటినా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదంటూ సోషల్ మీడియాలో అభ్యర్థులు నిరీక్షిస్తున్న ఫొటోలు వైరల్‌గా మారాయి. దీంతో ఎట్టకేలకు ఇద్దరు ఉన్నతాధికారులు జడ్పీ చైర్‌పర్సన్ చాంబర్‌కు వచ్చారు. దీంతో ఉద్యోగార్థుల నిరీక్షణ ఫలించింది. చైర్‌పర్సన్, సీఈఓ చేతుల మీదుగా 17 మంది అభ్యర్థులకు టైపిస్టులుగా నియామక ఉత్తర్వులు అందజేశారు. జడ్పీలో నెలకొన్న ఆధిపత్య పోరు కారణంగా నిన్నటి వరకూ ఉద్యోగులే ఇబ్బంది పడగా సోమవారం ఘటనలో కారుణ్యం నియామకం కింద ఆర్డర్ కాపీలు అందుకున్న అభ్యర్థులూ ఈ సమస్యలు చవిచూడాల్సి వచ్చింది.

సిగ్గుపడదాం..!







శ్రీకృష్ణపై దాడి చేసింది నేర చరితులు
కర్ణాటక మద్యం, రేషన్ బియ్యంతో దందా
దాడి వీడియోలు చూసి గుర్తు పట్టిన స్థానికులు
సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులతో పైశాచిక ఆనందం

ఒకడు కర్ణాటక మద్యం అమ్ముతుంటాడు. ఇంకొకడు రేషన్ బియ్యాన్ని కర్ణాటకకు తరలించి అమ్మి.. సొమ్ము చేసుకుంటాడు. వేరొకడు స్థానికులపై అకారణంగా దాడి చేస్తాడు. వారిపైనే ఎదురు కేసులు పెడతాడు. ఇలా ఒక్కొక్కడిది ఒక్కో నేర చరిత్ర..! కొందరు పోలీసు రికార్డుల్లో ఉన్నారు. మరికొందరు అధికార పార్టీ అండతో రికార్డులకు ఎక్కలేదంతే..! నేరాలు చేసినా ఎవరూ ప్రశ్నించకూడదని.. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నాయకులు తమకు బాగా తెలుసని చెప్పుకుంటారు. వారితో దిగిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి.. ఫోజులు కొడుతుంటారు. వీళ్లంతా ఎవరో కాదు..! విధి నిర్వహణలో ఉన్న ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై విచక్షణ కోల్పోయి దాడికి తెగబడ్డ మందలోని అసాంఘిక శక్తులు. ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాల పరిధిలో వీరి ఆగడాలను భరించలేని జనం.. ఆంధ్రజ్యోతి సిబ్బందితో తమ ఆవేదనను పంచుకుంటున్నారు. ఇంకో చిత్రమేమిటంటే.. మహిళ మెడలో గొలుసు తెంచుతుంటే.. అక్కడి జనం శ్రీకృష్ణను కొట్టారంట..! ఇలా సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారు..! శ్రీకృష్ణ జేబులో పర్సు లాక్కున్నారు. సెల్ ఫోన్‌లు లాక్కున్నారు. రూ.లక్షల విలువైన కెమెరా లాక్కున్నారు. అర్థమైందా..? ఎవరు దొంగలో..! ఎవరు పిక్ పాకెటర్లో..! సిద్ధం సభలో చొరబడ్డ దొంగల ముఠా ఈ దాడి చేసిందా..? లేక నిజంగానే మంత్రి, ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకుల అండ ఈ ముఠాకు ఉందా..? స్పందించాల్సింది అధికార పార్టీనే..! సమాధానం చెప్పాల్సింది ఓట్లేసి గెలిపించిన ప్రజలకే..! ఫేక్ పోస్టులు పెట్టి.. నైతికంగా దెబ్బతీయాలని చూస్తే.. మీరు ఆకాశం మీద ఉమ్మేసినట్లే..! ఈ దుశ్చర్యను అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ఖండించడం, ఆవేదన వ్యక్తం చేయడాన్ని స్వాగతిస్తున్నాం..!

పోలీసులు స్పందించి ఉంటే ఇంత జరిగేది కాదు



సిద్ధం సభలో ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి జరిగే సమయంలో అక్కడున్న పోలీసులు స్పందించి ఉంటే ఇంత జరిగేది కాదు. వైసీపీ అల్లరిమూకలు ఆటవికంగా శ్రీ కృష్ణపై దాడి చేయడం దారుణం. సాక్షాత్తు సీఎం సభలో దాడులు జరుగుతున్నాయంటే ఆయన స్వభావం ఏమిటో అర్థమవుతోంది. సభలో వందలాది మంది అల్లరిమూకలు మద్యం సేవించి చెలరేగిపోయారు. ఇదంతా వారి నాయకుడి ఆదేశానుసారమే జరిగింది. మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. ఫొటో గ్రాఫర్‌పై దాడి చేసినవారిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.

- పరిటాల సునీత, మాజీ మంత్రి

సీఎం జగన్ బాధ్యత వహించాలి



సీఎం చేపట్టిన సిద్ధం బహిరంగ సభలో ఆయన సమక్షంలోనే ఫొటో గ్రాఫర్ శ్రీ కృష్ణపై దాడి జరిగింది. ఇందుకు సీఎం జగన్ బాధ్యత వహించాలి. సీఎం బాధ్యతారాహిత్యంతోనే ఈ దాడి జరిగింది. రాబోవు ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ గూండాలు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారు. ఉరవకొండలో జర్నలిస్టులపై దాడి జరిగినప్పుడు దోషులపై చర్యలు తీసుకొని ఉంటే... ఇప్పుడు ఈ సంఘటన జరిగేది కాదు. పోలీసులు ఇప్పటికైనా జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.

- కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి

హత్యాయత్నం కేసు నమోదు చేయాలి



సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై విచక్షణా రహితంగా దాడి చేసిన వైసీపీ అల్లరి మూకలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి. జగన్ తనకు ఒక పేపర్, మీడియా ఉన్న సంగతిని మరిచినట్లు ఉంది. ప్రభుత్వాలు మారితే వారి మనుగడ ఏమిటో అర్థం చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. టీడీపీ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. వైసీపీ అల్లరిమూకలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి. ప్రజాస్వామ్యంలో గొంతులు ప్రశ్నిస్తూనే ఉంటాయి. అందుకు సమాధానాలు చెప్పాలి.

- పయ్యావుల కేశవ్, పీఏసీ చైర్మన్

దాడి నీచమైన చర్య



రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి నీచమైన చర్య. సిద్ధం సభలో సీఎం జగన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతోనే వైసీపీ రౌడీలు రెచ్చిపోయి దాడికి తెగబడ్డారు. శ్రీకృష్ణను టార్గెట్ చేసి దారుణంగా కొడుతుంటే పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో పరిస్థితి మరింత అదుపు తప్పింది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు కలుగజేసుకొని దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి. శ్రీకృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం.

- పల్లె రఘునాథరెడ్డి, మాజీ మంత్రి

దాడి అమానవీయం



ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్‌పై వైసీపీ గూండాల దాడి అమానవీయం. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సాక్షి విలేకరులు బహిరంగ సభలకు ఎప్పుడూ వచ్చినా ఎవరినీ చితకబాదిన సంఘటనలు లేవు. రాష్ట్ర ప్రజలు ఒక నియంత పాలనలో ఉన్నారనేందుకు రాప్తాడు సిద్ధం సభలో ఫొటోగ్రాఫర్ శ్రీ కృష్ణపై జరిగిన దాడే నిదర్శనం. వ్యవస్థలను మేనేజ్ చేయడమే కాదు... అవసరమొస్తే ఎవరినైనా ఏమైనా చేయగలమంటూ వైసీపీ గూండాలు ప్రవర్తిస్తుండటం దారుణం. పోలింగ్ సజావుగా జరగకుండా చేసేందుకు వైసీపీ కార్యకర్తలను సీఎం జగన్ ప్రోత్సహిస్తున్నట్లు ఉంది.

- వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే

ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు



మీడియా ప్రతినిధులపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిది. ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ అల్లరిమూకలు విచక్షణారహితంగా దాడి చేయడం హేయం. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసే మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం వైసీపీ దుర్మార్గ పాలనకు నిదర్శనం. సిద్ధం సభ అట్టర్ ఫ్లాప్ అయిందన్న అక్కసుతో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. దోషులను వెంటనే అరెస్టు చేసి హత్యాయత్నం కేసు నమోదు చేయాలి. సిద్ధం సభలో వైసీపీ కార్యకర్తలను కంట్రోల్ చేయలేకపోయిన సీఎం జగన్‌పైనా కేసు నమోదు చేయాలి.

- బీకే పార్థసారథి, టీడీపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు

దాడి హేయం..



ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడి చాలా హేయమైన సంఘటన. ప్రజాస్వామ్యంపై గౌరవం లేనివారు చేసే పిరికి చర్య ఇది. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదన్న ఆక్రోశంతో వైసీపీ నాయకులు దాడికి పాల్పడుతున్నారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని నమ్మే జగన్ పాలనలో ఇటువంటి సంఘటనలు సర్వసాధారణమైపోయాయి. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

- జితేంద్రగౌడు, మాజీ ఎమ్మెల్యే

ప్రభుత్వానిదే బాధ్యత..



సమాజంలో వాస్తవాలను వెలికి తీసి ప్రజలకు తెలియజేసే జర్నలిస్టులపై వైసీపీ అల్లరి మూకలు దాడులు చేయడం దారుణం. ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రాష్ట్రంలో జర్నలిస్టుల పట్ల వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడడం పరిపాటిగా మారింది. ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

- వెంకటశివుడు యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి

రాష్ట్రంలో గూండారాజ్యం..



రాష్ట్రంలో గూండా రాజ్యం నడుస్తోంది. ముఖ్యమంత్రి జగన్ సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ అల్లరిమూకలు దాడులు చేయడమే ఇందుకు నిదర్శనం. వైసీపీ పాలనలో జర్నలిస్టులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ప్రజలకు రక్షణ కరువవుతుంది.

-ఉమామహేశ్వరనాయుడు, టీడీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్


అల్లరిమూకలను వెంటనే అరెస్ట్ చేయాలి



ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ దాడి చేసిన అల్లరిమూకలను వెంటనే అరెస్ట్ చేయాలి. వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలి. నిత్యం దాడులతో వేధిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయి.

-ఉన్నం హనుమంతరాయచౌదరి, మాజీ ఎమ్మెల్యే

దాడులకు సిద్ధం చేసినట్లుంది...



సిద్ధం సభలో జగన్ ప్రసంగం వింటే ఆ పార్టీ నాయకులను ఇక దాడులకు సిద్ధమా అని హెచ్చరికలు ఇచ్చినట్లు ఉంది. దీనివల్లే వైసీపీ అల్లరి మూకలు రెచ్చిపోయి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన మీడియాపై తరుచూ దాడులు జరుగుతూనే ఉన్నాయి. మీడియా స్వేచ్ఛను కాపాడాలి. కేంద్రం, అత్యున్నత న్యాయస్థానాలు కలుగజేసుకుని పాత్రికేయులకు రక్షణ చట్టాలను తీసుకురావాలి. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తాం.

-అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి

దాడి చేసి.. ఎదురుదాడా..?

శ్రీకృష్ణపై దుష్ప్రచారాన్ని నియంత్రించండి
వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలాకు రాంభూపాల్ లేఖ




అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 19: సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసింది కాక, వైసీపీ సోషల్ మీడియాలో అతనిపై దుష్ప్రచారం చేయడం తగదని, దీన్ని నియంత్రించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యకు సోమవారం ఆయన లేఖ రాశారు. సిద్ధం సభలో అల్లరి మూకలు ఫొటో జర్నలిస్టుపై పాశవికంగా దాడి చేయడం సహించరానిదని ఆయన పేర్కొన్నారు. దాడికి కారకులైనవారిని అరెస్టు చేయించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత సభను నిర్వహించిన వైసీపీపై ఉందని అన్నారు. అందుకు భిన్నంగా దాడికి గురైన వ్యక్తిపైనే వైసీపీ సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై జోక్యం చేసుకుని, అసత్య ప్రచారాలను ఆపాలని పైలా నరసింహయ్యను కోరారు. వృత్తిరీత్యా ఆంధ్రజ్యోతిలో పనిచేస్తున్న శ్రీకృష్ణ అత్యంత సౌమ్యుడు, వివాదరహితుడని పేర్కొన్నారు. గత 18 సంవత్సరాలుగా శ్రీకృష్ణ అన్ని రాజకీయ పార్టీలు, అనేకమంది నాయకులకు సుపరిచితుడని అన్నారు. అలాంటి వ్యక్తిమీద దాడి జరిగితే దాన్ని ఖండించి, అల్లరి మూకలను నియంత్రించాల్సిందిపోయి, తప్పుడు ప్రచారాలు చేయడాన్ని ప్రజలెవరూ సహించరని పేర్కొన్నారు. శ్రీకృష్ణ మహిళల చైన్ లాగాడని, మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించాడని వైసీపీ సోషల్ మీడియాలో అబద్ధపు ఆరోపణలు చేయడం అభ్యంతరకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు ప్రజల విశ్వాసాన్ని పొందవని, ఇప్పటికైనా జోక్యం చేసుకుని సోషల్ మీడియాలో దుష్ప్రచారాన్ని నియంత్రించాలని పైలా నరసింహయ్య ఆయన కోరారు.



నగరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గౌస్ ఆధ్వర్యంలో...

ప్రశ్నించే గొంతును నొక్కడం హేయమైన చర్య: ఎమ్మెల్యే బాలకృష్ణ



హిందూపురం, ఫిబ్రవరి 19: ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలను ప్రశ్నించే మీడియా గొంతు నొక్కడం, పాత్రికేయులపై దాడులు చేయడం హేయమైన చర్య అని ఎమ్మెల్యే బాలకృష్ణ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద ఆదివారం జరిగిన సిద్ధం సభలో ముఖ్య మంత్రి జగన్ అక్కడే ఉన్న సమయంలోనే... విధి నిర్వహణలో భాగంగా ఫొటోలు తీసేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. సమాచార సేకరణకు వెళ్లిన పాత్రికేయులపై వైసీపీ నాయకులు దాడి చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో పాత్రికేయులపై దాడులు పెరిగాయని, వారికి రక్షణ కరవైందన్నారు. వారి రక్షణకు కఠిన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కాలనుకోవడం హర్షించేదగినది కాదన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజు మరెంతో దూరంలో లేదని, ప్రజలందురూ గమనిస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు దాడిలో గాయపడిన శ్రీకృష్ణకు సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.



కళ్యాణదుర్గంలో కళ్లకు గంతలు కట్టుకుని ఉమామహేశ్వనాయుడు నిరసన



గుత్తిలో వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో...



హిందూపురంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్లకార్డులను ప్రదర్శిస్తున్న జర్నలిస్టులు



పెనుకొండలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సవిత



సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ వద్ద...

వెరీ బ్యాడ్..!

ఫొటోగ్రాఫర్‌పై దాడి అమానవీయం
చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటాం
ఎస్పీ అన్బురాజన్



ఎస్పీ అన్బురాజన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

అనంతపురం, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి అమానవీయమని ఎస్పీ అన్బురాజన్ విచారం వ్యక్తం చేశారు. దాడి వీడియోను తాను చూశానని, 'వెరీ బ్యాడ్' అని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు విన్నవించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. దాడి చేసినవారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని ఎస్పీని కోరారు. దీనికి ఎస్పీ స్పందిస్తూ.. దాడి ఘటన గురించి తనకు ఆదివారం రాత్రి 11.30 గంటల సమయంలో తెలిసిందని అన్నారు. ఈ ఘటన గురించి తనకు సమాచారం ఇచ్చిన అందరికీ స్పందన తెలియజేశానని అన్నారు. దాడికి పాల్పడ్డవారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సిద్ధం సభ రద్దీ కారణంగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని, సమస్యను పరిష్కరించేందుకు అక్కడే ఉండిపోవాల్సి వచ్చిందని అన్నారు. అందుకే ఈ ఘటన ఆలస్యంగా తన దృష్టికి వచ్చిందని అన్నారు. దాడి చేసినవారి వీడియో ఆధారాలు ఉన్నాయన్నారు. వాటి ఆధారంగా దాడి చేసిన అందరిపైనా కేసు నమోదు చేస్తామని, అరెస్టు చేస్తామని అన్నారు. ఈ సంఘటనను మానవీయ కోణంలో చూస్తున్నామన్నారు. ఎలాంటి సందేహాలు అవసరం లేదని, విధి నిర్వహణలో ధర్మంగా చేస్తానని అన్నారు. 'జర్నలిస్టులుగా మీరు ప్రొఫెషనల్స్. మీ బాధ్యతలను మీరు నిర్వర్తించాల్సిందే. మీడియా మిత్రులుగా, ఫోర్త్ పిల్లర్‌గా మీ పని మీరు చేయాల్సిందే. నిష్పక్షపాతంగా, భయం లేకుండా మీ వృత్తి ధర్మాన్ని మీరు నిర్వర్తించాల్సిందే. అందుకు మేం సపోర్ట్ ఇవ్వాల్సిందే. సెక్యూరిటీ కల్పించాల్సిందే' అని సానుకూలంగా స్పందించారు. ఉరవకొండ, పాల్తూరులో గతంలో జర్నలిస్టులపై దాడి చేసినవారిపై కేసులు నమోదు చేశామని గుర్తు చేశారు. ఏవిధంగా చూసినా ఫొటోగ్రాఫర్‌పై దాడి అమానవీయమేనని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రత్యేక సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేస్తామని అన్నారు. అంతవరకు గ్యారంటీ ఇవ్వగలనని అన్నారు.

ఇలాంటి దాడులకేనా సిద్ధం?



మీడియాపై దాడులు చేయించేందుకేనా సిద్ధం సభలు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తుండగానే మీడియాపై దాడి జరగడం సిగ్గు చేటు. ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీడియా స్వేచ్ఛను హరించడం తగదు. దాడులకు తెగబడుతున్న వైసీపీకి నూకలు చెల్లాయి. శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.

- ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు

ప్రజాస్వామ్యంలో చీకటి రోజు..



జర్నలిస్టుపై దాడి చేయడమంటే ప్రజాస్వామ్యంపై దాడిగా పరిగణిస్తున్నాం. ఇది చీకటి రోజు. పాత్రికేయులకే ప్రభుత్వం రక్షణ కల్పించకపోతే ప్రజలకు ఏం కల్పిస్తుంది? శ్రీకృష్ణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. దాడి చేసిన వారిపై హత్యానేరం కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి.

అబ్దుల్ అబూ, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి

సిద్ధం సభ.. ప్రజలను భయపెట్టేందుకే..



పెనుకొండ టౌన్: సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేయడం ద్వారా ప్రజలను భయపెట్టేలా సీఎం జన్ సందేశం ఇచ్చారు. దాడి అమానుషం. వైసీపీ పాలనలో జర్నలిస్టులకే రక్షణ లేదు. సామాన్య ప్రజలపై అరాచకాలు చేస్తే దిక్కులేదు. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.

- సవిత, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

దాడి హేయం



కదిరి: ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ అల్లరిమూకలు దాడి చేయడం హేయమైన చర్య అని టీడీపీ కదిరి నియోజవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. వైసీపీ పాలనలో సామాన్యుల నుంచి అన్ని పార్టీలవారిపై దాడులు జరిగాయన్నారు. నేడు పాత్రికేయులను సైతం వదలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని మంటకలిపారని మండిపడ్డారు. వైసీపీ అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలన్నారు.

ప్రతికాస్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వం



రాష్ట్రంలోఎవరైనా సరే ప్రభుత్వ దుశ్చర్యలను ప్రశ్నిస్తే వారిపై భౌతిక దాడులకు దిగుడం పరిపాటైంది. ప్రభుత్వం ఆంధ్రజ్యోతి తదితర చానల్స్ ను వెలివేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమే. ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇలాంటి దుర్మార్గపు చర్యలను సహించేది లేదు. ఈ విషయాన్ని రాష్ట్ర గవర్నర్ , డీజీపీ, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళతాం. దోషులు ఎవరైనా వదిలిపెట్టేది లేదు.

- జీఎం శేఖర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

దాడి పిరికిపంద చర్య



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై రాప్తాడు సిద్ధం సభలో దాడి చేయడం వైసీపీ నాయకుల పిరికిపంద చర్య. సిద్ధం సభ సాక్షిగా ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, ఇతర పాత్రికేయులపై వైసీపీ మూకలు దాడి చేయడం అమానుషం. రాప్తాడు సిద్ధం సభకు తన వృత్తిధర్మంగా వెళ్లి కవర్ చేస్తున్న శ్రీకృష్ణపై జరిగిన దాడిని సీపీఐ తీవ్రంగా ఖండిస్తోంది.

- జగదీష్, సీపీఐ రాష్ట్ర నాయకుడు

సభ్యసమాజం తలదించుకునేలా..



మీడియాపై దాడి హేయం. ఇది పిరికిపందల చర్య. విధినిర్వహణలో ముఖ్యమంత్రి పర్యటనను కవర్ చేయడానికి వెళ్లిన ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. మీడియాకే రక్షణ లేదంటే సామాన్య పరిస్థితి ఏమిటి? కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీకృష్ణకు అండగా ఉంటాం.

- శంకర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు

సీఎం ఉసిగొల్పారు

భవానీ రవికుమార్, జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



అనంతపురం ప్రెస్‌క్లబ్: చొక్కాలు మడతపెట్టి వ్యాఖ్యలు చేసి సీఎం జగన్ వైసీపీ రౌడీలను మరింత రెచ్చగొట్టారు. ఆ నేపథ్యంలోనే అల్లరిమూకలు రెచ్చిపోయి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఫ్యాన్‌ను మడతపెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నా యన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రతి సభలో సిద్ధం... సిద్ధం అంటున్న జగన్‌ను... జైలుకు పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అధికారం, దౌర్జన్యంతో మీడియా, జర్నలిస్టులపై దాడులు చేయాలని చూస్తూ ఊరుకునేది లేదు. శ్రీకృష్ణ కు జనసేన పార్టీ తరుపున అండగా ఉంటాం. శ్రీకృష్ణ విషయంలో పోలీసులు ప్రదర్శించిన అలసత్వాన్ని సరిచేసుకోవాలంటే... నిందితులను కఠినంగా శిక్షించి జైలుకు పంపాలి. ఈ దాడికి సీఎం జగన్, ఎస్పీలు పూర్తి బాధ్యత వహించాలి.

జగన్‌రెడ్డివి.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు

పెండ్యాల శ్రీలత, జనసేన పార్టీ రాయలసీమ మహిళా విభాగం కో-ఆర్డినేటర్



సిద్ధం బహిరంగ సభలో సీఎం జగన్ రెడ్డి చొక్కాలు మడతపెట్టి అనే పదాలు వాడటం, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5 అనే పదాలను పదే పదే వాడి పరోక్షంగా వైసీపీ అల్లరి మూకలను ఉసిగొల్పాడు. ఈ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతోనే వైసీపీ రౌడీలు ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి తెగబడ్డారు. అందరూ చూస్తుండగానే కాళ్లతో, చెప్పులతో, కర్రలతో పైశాచికంగా దాడి చేశారు. పైగా పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ తమకేమీ సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడం దారుణం. ఈ దాడికి పూర్తి బాధ్యత సీఎం, పోలీసులు వ్యవహరించాల్సి ఉంటుంది.

సీఎం జగనే బాధ్యత వహించాలి

కాయగూరల లక్ష్మీపతి, జనసేన సీనియర్ నాయకుడు



రాప్తాడు సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి సీఎం జగనే నైతిక బాధ్యత వహించాలి. సభలో సీఎం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో వైసీపీ రౌడీలు రెచ్చిపోయి ఈ దాడికి పాల్పడ్డారు. పోలీసులు సైతం ప్రేక్షకపాత్ర వహించడంతో వైసీపీ రౌడీలు మరింత రెచ్చిపోయి పైశాచికంగా దాడి చేశారు. ఈ విషయంలో సీఎం జగన్, జిల్లా కలెక్టర్, ఎస్పీలు చొరవ తీసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలి. శ్రీకృష్ణ కుటుంబానికి అండగా జనసేన పార్టీ ఉంటుంది.

దాడి... అమానుషం

బండారు శంకర్, ఎంఈఎఫ్ జాతీయ నేత



రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై పాశవిక దాడి చేయడం అమానుషం. వైసీపీ రౌడీలు, అల్లరి మూకలు పనిగట్టుకునే దాడికి పాల్పడ్డారు. సభలో సీఎం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో వైసీపీ రౌడీలు మరింత రెచ్చి పోయారు. మీడియా సిబ్బందిపై భౌతికదాడులకు పాల్పడితే ఆ పార్టీకి నష్టమే తప్పా.. లాభం ఉండదన్నారు. దాడులు, దౌర్జన్యాలతో మళ్లీ అధికారంలోకి రావాల ని కుట్రలు పన్నడం అవివేకం. దాడికి పాల్పడిన దుండగులను అరెస్టు చేయాలి.

దాడి.. పిరికిపంద చర్య

శ్రీరాములు, ప్రజారక్షణ సమితి వ్యవస్థాపకుడు

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి అమానుషం. అది పిరికి పందల చర్య. వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయి దాడి చేస్తున్నా... వందలాది పోలీసులు అక్కడే ఉన్నా అడ్డుకోకపోవడం సిగ్గుచేటు. ఇలాంటి దాడులు జరగకుండా కాపాడాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

సీఎం జగన్ క్షమాపణ చెప్పాలి : బీజేపీ

అనంతపురం సెంట్రల్: ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడికి సీఎం జగన్ క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, అసెంబ్లీ కన్వీనర్‌లు గొంది అశోక్‌కుమార్, చైతన్య కిశోర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే శివకుమార్, జిల్లా అధ్యక్షుడు ప్రభుకుమార్, మండల శాంత కుమార్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి అయిన మీడియా ప్రతిని ధులపై వైసీపీ అల్లరి మూకలు దాడులు పిరికిపంద చర్యగా అభివర్ణించారు.

బీసీలపై దాడులు ఇంకెన్ని రోజులు

కొయ్యగూర పెద్దన్న, జిల్లా టీడీపీ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి

శింగనమల : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, బీసీ సామాజిక వర్గం బెస్త కులానికి చెందిన శ్రీకృష్ణపై రాప్తాడు సిద్ధం సభలో వైసీపీ అల్లరి మూకల దాడి సిగ్గుచేటు. ఇది బీసీలపై జగన్‌రెడ్డి చేయించిన దాడే. ఇలాంటి దాడులు చేసిన వారికి పోలీసులు కఠినంగా శిక్షించాలి.

హేయమైన చర్య

పుట్టా శ్రీధర్, ఏపీ బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

అనంతపురం క్లాక్‌టవర్ : ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ అల్లరి మూకల దాడి హేయమైన చర్య. ఇది దుర్మార్గపు చర్య. పౌర, పాత్రికేయుల హక్కులను కాలరాసే విధంగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రజాస్వామ్యంలో విధి నిర్వహణలో ఉన్న పాత్రికేయులకు రక్షణ కల్పించాలి. కృష్ణపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.

దాడి దుర్మార్గం

మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్, అనంతపురం రూరల్ మండలం

అనంతపురంరూరల్ : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ రౌడీలు చేసిన దాడి దుర్మార్గం. విధి నిర్వహణలో ఉన్న వ్యక్తిని కొట్టడం దారుణం. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత జర్నలిస్టుల స్వేచ్ఛ లేకుండా పోయింది. దాడికి పాల్పడిన వైసీపీ గుండాలపై కేసులు నమోదు చేయాలి.

దాడి అమానుషం

అల్తాఫ్, సాంబశివుడు, టీవీరెడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక

అనంతపురంరూరల్ : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ శ్రేణుల దాడి అమానుషం. యాజమాన్యాలపై ఉన్న కోపాన్ని ఉద్యోగ ధర్మం నిర్వహిస్తున్న మీడియా ఫొటోగ్రాఫర్లపై చూపిస్తూ భౌతిక దాడులకు దిగడం దారుణం. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

అరాచకానికి నిదర్శనం

మాసూల చంద్రమోహన్, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్

శింగనమల: వైసీపీ అరాచకానికి ఈ దాడి నిదర్శనం. వైసీపీ నాయకులు మీడియాను సైతం బెదిరిస్తున్నారు. ఈ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధిచెబుతారు.

సుమోటోగా తీసుకోవాలి

అనంతపురం సెంట్రల్ : శ్రీకృష్ణపై జరిగిన దాడిని న్యాయస్థానం సుమోటోగా తీసుకోవాలని ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర కోరారు. అధికారం అశాశ్వతమని, మీడియా ప్రతినిధులు నిరంతర ప్రజా గొంతుకుగా పనిచేస్తారని అన్నారు. అయితే రాజకీయపార్టీ నాయకులు, కార్యకర్తలు రౌడీమూకల్లా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదన్నారు. దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించకుంటే ప్రజాగొంతుక ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.

దాడి.. నీచం

నార్పల: ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ అల్లరిమూకలు దాడి నీచమని సీపీఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ మండిపడ్డారు. స్థానిక మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దాడులు చేసిన వారిని పోలీసులు గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో సీపీఐ మండల సహాయకార్యదర్శి చాపలరామాంజి, సీనియర్ నాయకు లు నాగరాజు, సుధాకర్, రమేష్, శంకర్, పెద్దపెద్దయ్య, నారాయణప్ప పాల్గొన్నారు.

ఇది పేటీఎం బ్యాచ్ నీచ చర్య

అనంతపురం క్లాక్‌టవర్ : సీఎం జగన్, వైసీపీ సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడి.. పేటీఎం బ్యాచ్ నీచ, దుర్మార్గపు చర్య అని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా చంద్రమోహన్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రధర్ యాదవ్ అన్నారు. ఆ వైసీపీ అల్లరి మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని ఇప్పటికే సుప్రీంకోర్టు సూచించిందని గుర్తుచేశారు. అయినా ఇంతవరకు పోలీసులు స్పందించకపోవడం దారుణమన్నారు.

వైసీపీ అరాచకాలకు ఇది నిదర్శనం

అనంతపురంరూరల్ : అధికార పార్టీ అరాచకా లకు, దౌర్జన్యాలకు ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫ ర్ కృష్ణపై దాడే నిదర్శనమని జిల్లా బీసీసెల్ అధ్యక్షు డు ఆవుల కృష్ణయ్య అన్నారు. అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ కుమ్మర శాలి వాహన సాధికర కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఓబుళపతి, బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుమ చౌడయ్యతో కలసి ఆయన మాట్లాడారు. దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించా లన్నారు. భవిష్య త్తులో ఇలాంటి పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.





అనంతపురం అర్బన్ : ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ బెస్త శ్రీకృష్ణపై దాడిని నిరసిస్తూ బెస్త సేవా సంఘం నాయకులు స్థానిక అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. జిల్లా ఎస్పీ అన్బురాజన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్ర మంలో బెస్త సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ చేపల హరి, బెస్త సేవా సంఘం నాయకులు బాస్కర్, అశోక్, నాగరాజు, శంకర్, వెంకటేష్, సురేష్, బాలన్న పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్ : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీ కృష్ణపై వైసీపీ అల్లరి మూకలు దాడిని నిరసిస్తూ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్‌మొద్దీన్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు స్థానిక అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు హరీష్‌రెడ్డి, గోపాల్, మున్వర్, సుధాకర్, ఫక్రుద్దీన్, చంద్ర, ఇర్షాద్, రఫి, చోటు, రామకృష్ణ, తిరుపాల్ పాల్గొన్నారు.



గార్లదిన్నె : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వైసీపీ అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు స్థానిక ప్రెస్‌క్లబ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జునకు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరెడ్డి, శివ, ఆదినారాయణ, ఓబులేసు, కిష్టయ్య, నందకుమార్ పాల్గొన్నారు.



నార్పల : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని నార్పల ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డికి వామ పక్ష నాయకులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్, సహాయ కార్యదర్శి రమేష్, సీపీఎం మండల కార్యదర్శి కుల్లాయప్ప, సీనియర్ నాయకులు సుధాకర్, శివశంకర్, శీనా పాల్గొన్నారు.



రాప్తాడు : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పత్రికా స్వేచ్ఛను తుంగలో తొక్కేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రవీంద్ర, రైతు సంఘం నియోజకవర్గ ప్రెసిడెంట్ వెంకట్రాముడు, ఏఐటీయూసి నాయకులు దుర్గాప్రసాద్, సీపీఐ నాయకులు నగేష్, బాషా పాల్గొన్నారు.

దాడి.. దారుణం..!

- ఇది పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగింది
- జగన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణం
- టీడీపీ, జనసేన, సీపీఐ, కుల, ప్రజాసంఘాల నేతల మండిపాటు
- ఆస్పత్రిలో పలువురి నేతల పరామర్శ

ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్: 'రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగింది. సిద్ధం సభలో మీడియాపై సీఎం జగన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతోనే వైసీపీ అల్లరి మూకలు ఈ దాడికి పాల్పడ్డాయి. అక్కడే పోలీసులు ఉన్నా.. పట్టించుకోకపోవడంతో వైసీపీ అల్లరి మూకలు మరింత రెచ్చిపోయి పైశాచిక దాడికి పాల్పడ్డాయి.' అని టీడీపీ, జనసేన, సీపీఐ నేతలు మండిపడ్డారు. పావనీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీకృష్ణను పలువురు నాయకులు పరామర్శించారు.



ఆత్మకూరు: వైసీపీ సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ క్రిష్ణపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని టీడీపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. అనంతపురంలోని పరిటాల క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి సభలోనే జర్నలిస్టులపై దాడులు జరుగుతుంటే.. ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరుశురామ్, పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జిలు క్రిష్ణమోహన్ చౌదరి, వెంకటనారాయణ, మాజీ కన్వీనర్లు వేణుగోపాల్, సూరి, నాయకులు శ్రీనివాసరెడ్డి నాగేంద్ర, బాలు, రవీంద్రారెడ్డి, రఘునాథరెడ్డి, నారాయణస్వామి, బిస్కర్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.



రామగిరి : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడికి పాల్పడినవారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు, టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ర్యాలీగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిందితులను అరెస్టు చేయించాలని, వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు.



అనంతపురం క్లాక్‌టవర్: ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ అల్లరి మూకలు చేసిన దాడి ఆపార్టీ దిగజారుడుకు నిదర్శనమని ఎస్సీ, ఎస్టీ ప్రజాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మద్దెలచెరువు మల్లికార్జున మండిపడ్డారు. సోమవారం స్థానిక ఆ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... సీఎం జగన్‌రెడ్డి ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. దాడి చేసి తిరిగి సోషల్ మీడియాలో తప్పుడు, దిగ జారుడు పోస్టులు పెట్టడం దుర్మార్గమని విమర్శించారు. కృష్ణపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి, హత్యానేరం, నాన్‌బెయిలబుల్ కింద జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, పోలీసులు స్పందించని పక్షంలో ప్రజా ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చిరంజీవి, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.



గార్లదిన్నె : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుళ్లాయప్ప ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఇందులో డప్పు కళాకారుల సంఘం వ్యవస్థాపకుడు నాగరాజు, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర సభ్యులు కనుంపల్లి రాజా, కొట్టాల ఈశ్వరయ్య, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సభ్యులు చంద్ర, యుగంధర్, రవి పాల్గొన్నారు.



చెన్నేకొత్తపల్లి : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ అల్లరి మూకలు దాడిచేయడం పిరికిపంద చర్య అని టీడీపీ మండల కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దండు ఓబిలేసు మండిపడ్డారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ... దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ అంకేఅమరేంద్ర, బీసీసెల్ అధికార ప్రతినిధి ఎజ్జే శంకర్, ప్రధాన కార్యదర్శి ముత్యాలప్ప, నాయకులు మాడెం సూర్యనారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, చంద్ర, నాగరాజు, పణి, మల్లి పాల్గొన్నారు.



రాప్తాడు : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ కార్యకర్తలు దాడి చేయడం సిగ్గుచేటు అని టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు స్థానిక మీడియాతో మాట్లాడుతూ... దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ నారాయణస్వామి, కురుబ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ, మరూరు గోపాల్, వెంకట్రాముడు, పక్కీర్‌రెడ్డి, ధనుంజయ, రమేష్, సల్లప్ప పాల్గొన్నారు.

శింగనమల : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేసిన వైసీపీ అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఇందులో ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చిన్నప్పయాదవ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆదినారాయణ. చాకలి వెంకటేశ్, పెద్ద నగముని, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ రాంచరణ్ యాదవ్, జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, బండి వెంకటనారాయణ, బోయసత్తి, కాయల సురేష్, శంకర్, వెంకటేశ్, జాడేజా, అక్బర్, రాజుబాబు, మంతా వెంకటేశ్, నల్లప్ప, బాలకృష్ణ, కురాకు రాముడు, ఆంజినేయులు, సీపీఐ నాయకులు మధుయాదవ్, నేసే మధు, పవన్, ఆదినారాయణ పాల్గొన్నారు.



రాప్తాడులో టీడీపీ జెండా ఎగురవేస్తాం : పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 19: రాప్తాడులో టీడీపీ జెండా ఎగురవేస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. మండలంలోని నాగసముద్రం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు చంద్ర అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత సమక్షంలో టీడీపీలోకి చేరారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు. ఎన్నికల సమయానికి రాప్తాడులో వైసీపీ ఖాళీ కావడం ఖాయమని పరిటాల సునీత ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి, కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దండు ఓబుళేశు, మాజీ ఎంపీపీ అంకే అమరేంద్ర, బీసీసెల్ అధికార ప్రతినిధి ఎజ్జేశంకర్, ప్రధానకార్యదర్శి ముత్యాలప్ప, మాడెంసూర్యనారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, పణి పాల్గొన్నారు.

రాప్తాడు : మాజీ మంత్రి పరిటాల సునీత అనంతపురం క్యాంపు కార్యాలయంలో సోమవారం రాప్తాడు నియోజకవర్గ ముఖ్య నేతలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత టీడీపీ నేతలకు ఎన్నికలకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు.



పరిటాల సునీత సమక్షంలో టీడీపీలోకి చేరుతున్న వైసీపీ నాయకుడు

అనంతపురం డీఎస్పీ బాధ్యతల స్వీకరణ

అనంతపురం క్రైం: అనంతపురం డీఎస్పీగా వీరరాఘవరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన డీఎస్పీ ప్రసాదరెడ్డిని మదనపల్లికి బదిలీ చేసిన విషయం తెలిసిందే.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

అనంతపురం న్యూటౌన్: స్థానిక హెచ్ఎల్‌సీ కెనాల్ సమీపంలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందాడని రైల్వే పోలీసులు తెలిపారు. అతనికి 40 సంవత్సరాలు ఉంటాయని, ముస్లిం వ్యక్తి అయి ఉండవచ్చని, ఎలాంటి ఆధారాలూ దొరక్కపోవడంతో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసుకొని ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 85002 38200, 99088 37888ను సంప్రదించాలన్నారు.

ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం టౌన్ : ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని సోమవారం డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట ఏఐటీయూ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు ఆందోళన చేపట్టారు. ఏఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌గౌడు మాట్లాడుతూ ఏఎన్ఎంలపై అధిక పనిభారం మోపుతున్నారని, చిన్నచిన్న కారణాలకే సస్పెండ్ చేస్తూ వారిని మానసిక వేదనకు వైసీపీ ప్రభుత్వం గురి చేస్తోందన్నారు. అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ.బీ. దేవికి వినతి పత్రం అందజేశారు.

3న పిల్లలకు పోలియో చుక్కలు

అనంతపురం టౌన్ : పోలియో నుంచి పిల్లల సంరక్షణ కోసం మార్చి 3న పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ మేఘస్వరూప్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం పోలియో పోస్టర్లను విడుదల చేసిన ఆయన మాట్లాడారు. అన్నిశాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఐఓ యుగంధర్, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, డీసీహెచ్ఎస్ రవికుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ సుజాత పాల్గొన్నారు.

చిన్నారులకు అమ్మ సంస్థ అండ

అనంతపురం కల్చరల్ : పుట్టుకతోనే గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారులకు అమ్మ సంస్థ అండగా నిలిచింది. నగరంలోని ఆరో రోడ్డులో నివాసముంటున్న ఓబులేసు, జయమ్మ దంపతులకు పృథ్వీ (11), సంతోష్ (9) సంతానం. ఓబులేసు తోపుడుబండిపై వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈ పిల్లలిద్దరూ పుట్టుకతోనే గుండెజబ్బుతో బాధపడుతున్నారు. వారి గుండె ఆపరేషన్‌కు రూ.6లక్షలు ఖర్చవుతుందని వైద్యులు సూచించారు. దీంతో ఆ దంపతులు అమ్మ సంస్థను ఆశ్రయించారు. అమ్మ సంస్థ వ్యవస్థాపకుడు తరిమెల రమణారెడ్డి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందించారు.

దాడిచేసిన వారిని శిక్షించాలి : సీపీఎం

అనంతపురం కల్చరల్ : ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టు శ్రీకృష్ణపై దాడిచేసినవారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం నగర కార్యదర్శి రామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం క్లాక్‌టవర్ వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణపై వైసీపీ మూకలు విచక్షణా రహితంగా దాడి చేయడం అమానుషమన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కృష్ణమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, సూరి, ప్రకాష్, వెంకటనారాయణ, ముష్కిన్, జీవ, మారుతి, నాగరాజు, బాలకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, సిద్దు, భీమేష్, రాజు, లాలెమ్మ, చిదంబరమ్మ, మాబున్ని పాల్గొన్నారు.

కన్నులపండువగా శివపార్వతుల కల్యాణం

గార్లదిన్నె: స్థానిక శివాలయం వద్ద సోమవారం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. శివమాల ధరించిన శివభక్తులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

విజిలెన్స్ దాడులు

అనంతపురం న్యూటౌన్ : స్థానిక పంగల్‌రోడ్డులోని స్థానిక ఆర్టీటీ స్టేడియం వద్ద ఉన్న పోలేరమ్మ తల్లి ఫ్యామిలీ గార్డెన్ రెస్టారెంట్‌లో విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నాలుగు గ్యాస్ సిలిండర్స్‌ను సీజ్ చేశారు. అలాగే ఎస్వీ థియేటర్ సమీపంలోని గంగా దేవి హోటల్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఆరు గ్యాస్ సిలిండర్లను సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో సీఐ వెంకరమణ, ఎస్ఐ శేషగిరి, ఏఓ వాసుప్రకాష్, ఏఈఈ రవీంద్రనాథ్, సీఎస్‌డీటీ మహబుబ్‌బాషా పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినం

రామగిరి : రామగిరిలో టింబక్టు కలెక్టివ్ చిగురు ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినాన్ని సోమవారం నిర్వహించారు. మండ లంలోని విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. రామగిరిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో చిగురు కో-ఆర్డినేటర్ రామన్న, డిజైన్ కో-ఆర్డినేటర్ అడవి రాముడు, టింబక్టు కలెక్టివ్ ఆనంద్, నితిన్, చందన, రాధా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

అనంతపురం కల్చరల్ : స్థానిక శారదానగర్‌లోని శివబాలయోగి ఆశ్రమంలో అనంతేశ్వరి సమేత అనంతేశ్వరస్వామిలకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఫల పంచామృతాభిషేకాలు, క్షీరాభిషేకం, ప్రత్యేక అలంకరణలు, పూజాది కైంకర్యాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ అధ్యక్షుడు జూటూరు అరవింద్, ఉపాధ్యక్షుడు రత్నగిరి దేవరాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కండి : వైకుంఠం



అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 19: అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో క్లస్టర్, యూనిట్ ఇన్ చార్జిలతో సమావేశాన్ని నిర్వహించారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి, వైసీపీ పాలనలో అరాచకాలను ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబును మళ్లీ సీఎంగా చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. కొత్తగా పార్టీలోకి ఎవరైనా వస్తే ఆహ్వానిద్దామని, అందరినీ కలుపుకొని వెళ్లాలని సూచించారు.

గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధం

నియంత సీఎం జగన్ పాలనను గద్దె దింపేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాప్తాడు నిర్వహించిన సిద్ధం వైసీపీ బహిరంగ సభలో రాయలసీమ జిల్లాల నుంచి అధికార దుర్వినియోగంతో ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో ప్రజలను బలవంతంగా తరలించారన్నారు. తన పాలనలో ఏం అభివృద్ధి చేశాడన్నది జగన్ చెప్పకుండా కేవలం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను దూషించడం తప్పా ప్రజలకు చెప్పిందేమి లేదని విమర్శించారు. దోచుకోవడం, దాచుకోవడం తప్పా అభివృద్ధి ఎక్కడ చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. ఏపీని గంజాయికి నిలయంగా మార్చారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో అన్ని రకాల వర్గాలను నట్టేట ముంచిన జగన్‌ను రాబోవు ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

70 వసంతాల వేడుక

అనంతపురం కల్చరల్ : స్థానిక పాతూరు వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పాతూరు ఆర్యవైశ్య సంఘం 70 వసంతాల వేడుకలను సోమవారం సాయంత్రం నిర్వహించారు. అమ్మవారిశాల నుంచి ఊరేగింపుగా బయలుదేరి, బసవన్నకట్ట వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన పొట్టిశ్రీరాములు విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో హరిశ్చంద్రఘాట్ అధ్యక్షుడు తిరువీదుల జగదీష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిరిగుప్ప వెంకటేశ్వర్లు, పాతూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పిన్ని నాగరత్నం, ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శబరీష్, మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ సత్రసాల మంజునాథ్, పాతూరు విరూపాక్షేశ్వరాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ కలవల సతీష్, వైశ్య హాస్టల్ అధ్యక్షుడు ఆదిశేషయ్య, పాతూరు ఆర్యవైశ్య సంఘం మహిళామండలి నాయకురాలు చల్లా స్వర్ణలత పాల్గొన్నారు.

సింహవాహనంపై ఊరేగిన శ్రీవారు

బుక్కరాయసముద్రం : కొండమీదరాయుడి బ్రహ్మోత్సవా ల్లో భాగంగా సోమవారం స్వామి వారు సింహవాహనంపై విహరించారు. మంగళవారం శేషవాహనం సేవ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



ఉన్మాదానికి పరాకాష్ట

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై రాప్తాడు సిద్ధం సభలో జరిగిన దాడి కొందరు వైసీపీ నాయకుల ఉన్మాదానికి పరాకాష్ట అని పలువురు మండిపడ్డారు. దాడిని నిరసిస్తూ సోమవారం పలు చోట్ల జర్నలిస్టు యూనియన్ నాయకులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, విద్యార్థి యూనియన్ నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు భద్రత కల్పించాలని కోరారు. ఈమేరకు వివిధ మండలకేంద్రాల్లో తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

దాడిని ఖండించిన టీడీపీ, ప్రజాసంఘాలు



రాయదుర్గం, కణేకల్లు, ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టు కృష్ణపై జరిగిన దాడికి నిరసనగా సోమవారం రాయదుర్గం పట్టణంలో ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. అలాగే అర్బన్ సీఐ శ్రీనివాసులుకు వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యుజే అధ్యక్షుడు కమలాక్షుడు, జర్నలిస్టులు ఆవుల మనోహర్, ఖాజా, రాము, జనసేన మంజునాథ, సీపీఐ నాగార్జున, సీఐటీయూ మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ బంగి శివ, ఏఐఎస్ఎఫ్ కొత్రేష్, ఎమ్మార్పీఎస్ హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు. కణేకల్లులో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ లాలెప్ప, మరియప్ప, రమేష్, ముజమిల్, జర్నలిస్టులు గోవర్ధన్, ఫక్రుద్దీన్, సీపీఐ బషీర్ పాల్గొన్నారు.



జర్నలిస్టులపై దాడులు దారుణం: టీడీపీ

గుత్తి, ఫిబ్రవరి 19: జర్నలిస్టులపై వైసీపీ అల్లరి మూకలు దాడులు చేయడం దారుణమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి నిరసనగా సోమవారం స్థానిక గాంధీ సర్కిల్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. దాడికి ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని, జర్నలిస్టులపై దాడికి పాల్పడివారిని తక్షణమే గుర్తించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జావీద్, రమేష్, మాబు, సుధాకర్‌నాయుడు, రాము, రంగారెడ్డియాదవ్, నరేంద్రచౌదరి, మహేశ్వర్‌రెడ్డి, వెంకటశివుడు, సుంకన్న, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి: ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడి అమానుషమని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య సోమవారం తెలిపారు. దాడిచేసిన వైసీపీ అల్లరిమూకలను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు.

పిరికిపంద చర్య: ఉన్నం



కళ్యాణదుర్గం: ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ అల్లరి మూకలు దాడి పిరికిపంద చర్య అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయచౌదరి విమర్శించారు. సోమవారం పట్టణంలోని ఉన్నం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అల్లరి మూకలను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీడీపీ నాయకులు ఆర్‌జీ శివశంకర్, గోళ్ల వెంకటేశులు, అబ్దుల్ రెహమాన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి



పామిడి: సిద్ధం సభ కవరేజ్ కోసం వెళ్లిన ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ అల్లరి మూకల దాడి వంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మండల విలేకరులు.. డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు పుంజా మురళీకృష్ణ, రౌతుల నాగరాజు, లాలునాయక్, మల్లికార్జున, శివ, జోగి నాగరాజు, శ్రీధర్, రఫీ, గోపాల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిని అభివృద్ధి చేసిందే జేసీపీఆర్

తాడిపత్రి, ఫిబ్రవరి19: పట్టణాన్ని అభివృద్ధి చేసిందే మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అని మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్దుల్‌రహీం, టీడీపీ కౌన్సిలర్లు షెక్షావలి, రేష్మాపర్వీన్, మల్లికార్జున తదితరులు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. 2019 వరకు మున్సిపాలిటీలో 35వాహనాలు కండీషన్‌లో ఉండగా వాటిలో 25వాహనాలను చెత్తసేకరణకు ఉపయోగించేవారన్నారు. వైసీపీ అధికారంలోకి రావడంతో తాడిపత్రి మున్సిపాలిటీ తిరోగమనంలో పయనించిందన్నారు. చిన్నచిన్న రిపేర్లు ఉన్న చెత్త వాహనాలను మరమ్మతులు చేయించకుండా ఎమ్మెల్యే బంధువు రామకృష్ణారెడ్డికి చెందిన ట్రాక్టర్లను అద్దెకు ఉపయోగించి రూ.5.30లక్షలను వృథా చేశారన్నారు. ఈ అద్దెవాహనాలకు సంబంధించిన అగ్రిమెంట్ కూడా నకిలీది అని తెలిపారు.

పట్టణంలో పర్యటించిన జేసీపీఆర్



యువతితో మాట్లాడుతున్న జేసీపీఆర్

తాడిపత్రి, ఫిబ్రవరి19: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సోమవారం మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పర్యటించారు. పట్టణంలోని సీబీరోడ్డు, పోలీస్ స్టేషన్ సర్కిల్, కారింజలాడ్డీ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార దుకాణాల్లోకి వెళ్లి వారి వ్యాపారం గురించి ఆరాతీశారు. రోడ్లపై ఉన్న పండ్ల వ్యాపారుల వద్దకు వెళ్లి వ్యాపారం గురించి వాకబు చేశారు.

చంద్రబాబు పాలనతోనే అభివృద్ధి

యాడికి, ఫిబ్రవరి19: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నిట్టూరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పలు సమస్యలపై గ్రామస్థులను ఆరాతీశారు. ఈశ్వరమ్మ, రాజారెడ్డి, త్రినాథ్‌రెడ్డి, మాదాల అనిల్, ఆదినారాయణ, పరిమి చరణ్, రవికుమార్‌రెడ్డి, బొట్టు శేఖర్, గోపాల్, తాంద్ర విక్రమ్, మధురాజు, రామచంద్ర, సుభాన్ పాల్గొన్నారు.

వార్డుల్లో పర్యటన

తాడిపత్రి: పట్టణంలోని 32, 35వార్డుల్లో టీడీపీ ఇన్‌చార్జ్ జేసీ అస్మిత్‌రెడ్డి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. మేనిఫెస్టోలను పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే మన భవిష్యత్తు బంగారుమయంగా ఉంటుందన్నారు. వార్డుల్లోని సమస్యలను తమవంతుగా పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నా వైసీపీ వర్గీయులు అడ్డుకుంటున్నారని వారికి తెలియజేశారు.

అల్లరిమూకలను కఠినంగా శిక్షించాలి



గుంతకల్లుటౌన్: ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వైసీపీ అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని ఏపీయూడబ్ల్యుజే, టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఐఎంఎల్ నాయకులు సీఎస్‌డీటీ సుబ్బలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పవన్‌కుమార్‌గౌడ్, బండారు ఆనంద్, బీఎస్ కృష్ణారెడ్డి, సీపీఐ వీరభద్రస్వామి, జనసేన వాసగిరి మణికంఠ, టీ కేశప్ప, జింకలజగన్నాథ్, న్యాయవాది హేమాద్రి, ఫజులు, వాల్మీకి రాముడు, లక్ష్మీ, సీపీఐ నాయకులు ఎస్ఎండీ గౌస్, రామాంజనేయులు యాదవ్, గాజుల రఘు, పవర్‌శేఖర్, రామాంజనేయులు, జానయ్య, పాల్గొన్నారు.

దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి



కూడేరు: రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దారు రత్నరాధికకు విలేకరులు సోమవారం వినతిపత్రం అందజేశారు. విలేకరులు ఎర్రిస్వామి, ఆదినారాయణ, ముత్యాలు, ఈశ్వర్ తదితరులు ఎంపీడీఓ కార్యాలయంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు.

వైసీపీ పాలనలో ఎవరికీ రక్షణ లేదు



పెద్దవడుగూరు: సిద్ధం సభ కవరేజీకి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి హేయమైన చర్య అని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఎవరికీ రక్షణ లేకుండాపోయిందని విమర్శించారు. సమావేశంలో నారాయణస్వామి, చిరంజీవులు, వెంకటరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, తిలక్‌కుమార్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఎదుట ధర్నా



విడపనకల్లు: సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడికి నిరసనగా మండల టీడీపీ నాయకులు గ్రామ సచివాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతాప్‌నాయుడు, తిమ్మరాజు, తిప్పారెడ్డి, చంద్రశేఖర్, రాజు స్వామి, భీమలింగప్ప, రామాంజనేయులు, దేవేంద్ర, పరమేషప్ప, అల్లప్ప, వెంకటేశులు, సీ గంగన్న పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి



బెళుగుప్ప: ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వైసీపీ అల్లరిమూకలపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని టీడీపీ నాయకులు ఏఎస్ఐ దేవదాసుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దతిప్పయ్య, మల్లికార్జున, సర్పంచ్ రాము, త్రివేదినాయుడు, వెంకట రెడ్డి, శివ, తిప్పేస్వామి, రామలింగస్వామి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో గూండారాజ్యం: ఉమా

కళ్యాణదుర్గం: పట్టణంలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిని ఖండిస్తూ ఉమామహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా ఎన్టీఆర్ భవన్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు కళ్లకు గంతలు కట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ దొడగట్ట నారాయణ, జిల్లా కార్యదర్శి తలారి సత్యప్ప, మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, రామరాజు, బిక్కి గోవిందరాజులు, నాగరాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి హేయం



గుత్తి: ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై రాప్తాడు సిద్ధం సభలో దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి, వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పలువురు విలేకరులు తహసీల్దారు భారతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టుల యూనియన్ నాయకులు ఆయూబ్‌బాషా, శేఖర్‌గౌడ్, అబ్దుల్‌సుభాన్, ప్రసాద్‌రెడ్డి, సురేంద్రనాథ్, రంగస్వామి, సులేమాన్, శివారెడ్డి, సురేంద్ర, ఎల్లప్ప, ఓబులేసు, నాగరాజు, రామకృష్ణ, పెద్దయ్య మాహబుబ్‌బాషా, వసంత్ పాల్గొన్నారు.

దాడిని నిరసిస్తూ డీఎస్పీకి వినతి పత్రం



తాడిపత్రి: ముఖ్యమంత్రి సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిచేసిన అల్లరిమూకలను వెంటనే అరెస్ట్‌చేయాలంటూ సోమవారం తాడిపత్రి డీఎస్పీ గంగయ్యకు పాత్రికేయులు వినతిపత్రం అందించారు.

దాడి అమానుషం: ఎస్సీ, ఎస్టీ జేఏసీ



కళ్యాణదుర్గంరూరల్: ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకలు చేసిన దాడి అమానుషమని ఎస్సీఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి దుయ్యబట్టారు. దీన్ని నిరసిస్తూ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. జర్నలిస్టుల రక్షణకై ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ తాలుకా ఇన్‌చార్జ్ చెలిమప్ప, తిమ్మప్ప, రామచంద్ర, వసంత్, బసవరాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

పుట్లూరు: ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని టీడీపీ ఎస్సీసెల్ కన్వీనర్ రామాంజనేయులు సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. వైసీపీ అల్లరి మూకలు పోలీసుల సమక్షంలో శ్రీకృష్ణపై దాడి చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, నియంత పాలన సాగుతోందన్నారు.

జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి



డీ.హీరేహాళ్: సిద్ధం సభలో ఫొటో జర్నలిస్టు శ్రీకృష్ణపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని మండల పత్రికా విలేకరులు డిమాండ్ చేశారు. సీపీఎం, సీపీఐ, రైతు సంఘం తదితర ప్రజా సంఘాల నాయకులతో కలిసి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని తహసీల్దార్ బాల ఈశ్వర్‌రెడ్డి, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మల్లయ్య, రామాంజినేయులు, బాస్కర్, మర్రిస్వామి, సిద్దేశ్‌నాయక్, ప్రకాష్, శివప్రసాద్, బసవరాజు, మల్లికార్జున, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రాగానే అందరినీ ఆదుకుంటాం: కేశవ్



మిర్చి రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేశవ్

విడపనకల్లు, ఫిబ్రవరి 19: టీడీపీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని మహిళలు, రైతులకు, పేదలకు సూపర్ సిక్స్ పథకాలను అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తామని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మండలంలోని పాల్తూరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఎక్కడా అభివృద్ధి కానరావడం లేదన్నారు. అందుకే రాబోయే ఎన్నికల్లో వైసీపీని శాశ్వతంగా ఇంటికి సాగనంపాలన్నారు. అనంతరం మిర్చి రైతులతో చర్చించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ నాయకులు జీబీసీకి సకాలంలో సాగునీరు అందించి ఉంటే రైతులకు కనీసం పెట్టుబడులు అయినా తిరిగి వచ్చేవి అన్నారు. కార్యక్రమంలో బీడీ చిన్న మారయ్య, లాయర్ ప్రతాప్‌నాయుడు, చంద్రశేఖర్, తిమ్మరాజు, తిప్పారెడ్డి, కుమరు స్వామి, సినిమా రామాంజనేయులు, భీమలింగప్ప, హనుమంతు, రాజు స్వామి, కాలువ మారయ్య, ఓబుళయ్య, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనం నిరుపయోగం

రాయదుర్గం, ఫిబ్రవరి 19: రాష్ట్రంలో జగన్ సర్కార్ తన వికృతవిన్యాసాలతో విద్యారంగాన్ని సర్వనాశనం చేసిందని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజీలో భాగంగా రాయదుర్గం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల దుస్థితిపై సోమవారం ఆయన 45వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాలకు వసతుల పెంపులో భాగంగా గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రూ.4 కోట్లతో అదనపు భవనాన్ని నిర్మించిందన్నారు. నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఈ భవనాన్ని ఎందుకు ప్రారంభించడం లేదని కాలవ ప్రశ్నించారు. కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన భవనాన్ని పాలకుల నిర్లక్ష్యం కారణంగా మూలన పడేయడం అన్యాయమన్నారు.

జగన్ కళ్లకు కనబడుతున్న ఓటమి: టీడీపీ

గుంతకల్లు: ఎన్నికల్లో ఎదురుకానున్న ఓటమి జగన్ కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందని మాజీ శాసన సభ్యుడు జితేంద్ర గౌడు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జితేంద్రగౌడు తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఐదేళ్ల పాలనలో తానేమీ చేయలేదని, రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసినా సభల్లో జగన్ అబద్ధాలు పలుకుతున్నాడన్నారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడి హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని చంద్రబాబు విసిరిన సవాలును జగన్‌కు దమ్ముంటే స్వీకరించాలని ఎద్దేవాచేశారు. జగన్ హయాంలో విద్యాలయాలకు మాదక ద్రవ్యాలు చేర్చారని, విద్యా రంగాన్ని నిర్వీర్యం చేశారని, ఉద్యోగాలు లేకుండా చేశారని పేర్కొన్నారు. రాష్ట్రప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారన్నారు. ఇప్పటికైనా ప్రగల్భాలు, అపద్ధాలు పలకడం మాని పాలన చేతగాని తనాన్ని అంగీకరించాలని హితవు పలికారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ పవన్ కుమార్ గౌడు, నాయకులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, టీ కేశప్ప, హనుమంతు, ఫజులు, రాయల్ వెంకటేశులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో నిరసన



గుంతకల్లుటౌన్: రాప్తాడులో సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిని నిరసిస్తూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఎస్ కృష్ణారెడ్డి, తలారిమస్తానప్ప, కేశప్ప, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, జింకల జగన్నాథ్, హనమంతు, ముక్కన్నగారి రామాంజినేయులు, ఫజులు, లక్ష్మీనారాయణ, కురువశివన్న, ఆటోఖాజా, పులికొండ, గిడ్డయ్య, సుంకన్న బీ లక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను హరించరాదు



పామిడి: వైసీపీ సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి గర్హనీయమని మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్‌పీరా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. దాడిని ఖండిస్తూ రూరల్ నాయకులు డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, వైయా రామాంజనేయులు, చెన్నవరం మహబూబ్‌బాషా, వడ్డే ఆనంద్‌బాబు, రామలింగారెడ్డి, రాజేష్‌నాయక్, మహమ్మద్‌రఫీ, శివశంకర్, పల్లె శ్రీనివాసులు, రామకృష్ణ, కొట్టం మాలిక్‌బాషా, బొమ్మా మోహన్ కృష్ణ, నారాయణస్వామి, వెంకటేష్, సుదర్శన్‌బాబు, మల్లేష్‌రెడ్డి, సూరి, మాధవ, మస్తాన్, ఇప్పె నరసింహులు, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో ర్యాలీ



ఉరవకొండ: ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడి పిరికిపందల చర్యగా ఏపీయూడబ్ల్యుజే అభివర్ణించారు. దాడిని నిరసిస్తూ ఉరవకొండలో ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దారు శ్రీనివాసులుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యుజే నాయకులు రమేష్‌బాబు, ఆనంద్‌రావు, షేక్షావలి బాలచంద్ర, గఫూర్, శేఖర్, అమరేష్, వీరేష్, టీడీపీ నాయకులు విజయ్‌భాస్కర్, నర్రాకేశన్న, నెట్టెంబోస్, గోవిందు, ఈడిగ వేణు, రామాంజినేయులు, సుదర్శన్, వరప్రసాద్, సీపీఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, సీపీఐ నాయకులు మల్లికార్జున, మనోహర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, చెన్నప్ప, సురేష్, విద్యార్థి సంఘాల నాయకులు భరత్, సుధాకర్ పాల్గొన్నారు.

దాడిని ఖండించిన తెలుగు యువత



బ్రహ్మసముద్రం: ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని తెలుగుయువత అధ్యక్షుడు నీలాస్వామి, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ ఓబుళేష్, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు ఖండించారు.

జర్నలిస్టుల నిరసన



కుందుర్పి: సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిని నిరసిస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు టీడీపీ నాయకులు, జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ తిప్పేస్వామికు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెద్ద నరసింహప్ప, వెట్టి హనుమంతరాయుడు, రవి, నాగరాజు, శ్రీరాములు, రంగనాథ్, ఈరణ్ణ, ఐటీడీపీ కోఆర్డినేటర్ అనిల్, సోమనాథ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.